క్లుప్తంగా

సీజ్ చేసిన వాహనాలకు 28న వేలం

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన 8కేసుల్లో స్వాధీనం చేసుకున్న 8వాహనాలకు ఈనెల 28న వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ పోలీసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు మంగళవారం ఉదయం 11గంటలకు నిర్వహించే వేలంలో పాల్గొనాలని పూర్తి వివరాలకు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పెద్దవూర : మండలంలోని బాసోని బావితండాకు చెందిన ముధావత్ చంప్లీకి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.18వేల విలువైన చెక్కును ఎమ్మెల్సీ కోటిరెడ్డి శనివారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడారు. నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నా ప్రజల ఆరోగ్యానికి బీఆర్ఎస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ శంకర్‌నాయక్, నాయకులు రమావత్ రవినాయక్, రమావత్ చందునాయక్, రవి నాయక్, మకట్‌లాల్, సురేష్ పాల్గొన్నారు.

ఎద్దుల పోటీలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని యల్లాపురం తండాలో మేరమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి ఎద్దుల పోటీలను శనివారం ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డిలు పారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బిక్షా నాయక్, మాజీ ఎంపీటీసీ దేవు నాయక్, నాయకులు రమణరాజు, అల్లి పెద్దిరాజు, శ్రవణ్ కుమార్, బుర్రి రాంరెడ్డి, రామకృష్ణ నాయక్, బాబురావు, సర్మస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ పిల్లలకు చేయూత



ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్స్ అందజేస్తున్న పీడీ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలంలోని అన్నారం ఐసీడీఎస్ సెక్టర్ పరిధిలోని బల్లూనాయక్‌తండాలో అంగన్‌వాడీ టీచర్ ఇటీవల మృతిచెందింది. దీంతో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సూపర్‌వైజర్లు, సీడీపీఓల ద్వారా సేకరించిన రూ.95వేలను శనివారం మిర్యాలగూడ ప్రధాన పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్‌ను ఆ బాలికలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రేఖ మమత, డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా రవి, డాక్టర్ లక్ష్మిప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ సతీష్, మిర్యాలగూడ కో ఆర్డినేటర్ కవిత, డీపీఏ సైదమ్మ, సూపర్‌వైజర్లు రేవతి, పద్మ, రాధిక, లీలాకుమారీ, మాధవి, నజియాబేగం, జ్యోతి, సుశీల పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం సహకరించాలని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశంలో లేవనెత్తారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు

● వైద్యసిబ్బందికి స్వల్పగాయాలు

మిర్యాలగూడ టౌన్ : ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో అందులో ఉన్న వైద్యసిబ్బంది గాయాలైన ఘటన మండలంలోని రామన్నపేట సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఫైలేరియా రోగుల నుంచి రక్తన మూనాలను తీసుకునేందుకు నైట్ డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది మిర్యాలగూడ నుంచి కారులో బయలుదేరారు. తుంగపాడు పంచాయతీ పరిధిలోని రామన్నపేట సమీయంలోని మూలమలుపు వద్ద రోడ్డు నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను ఈ కారు ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న వైద్యసిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్య సిబ్బంది ప్రయాణిస్తున్న కారులో బెలూన్లు తెరుచుకోవడంతో వైద్య సిబ్బంది పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేత

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని గుడిపల్లి గ్రామంలో శ్రీకృష్ణా యూత్ కబడ్డీ టీం క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వడ్లపల్లి చంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాట్లపర్తి రుక్మారెడ్డి, భద్రయ్యలు, రామలింగంలు కబడ్డీ డ్రెస్‌లను అందజేశారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు రాజకీయాలు సరికాదు

● ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



తిరుమలగిరి : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పార్టీ ద్వారా పదవులు పొందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి రాకపోవడం సరికాదని, నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండొచ్చు కానీ, పార్టీలో గ్రూప్ రాజకీయాలు సరికాదని జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. 35ఏళ్లలో నియోజకవర్గానికి జనారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని, ఈ 70ఏళ్ల వయస్సులో ఆయేన చేయబోయేది కూడా ఏమీలేదని ఏద్దేవా చేశారు. సాగర్ నియోజకవర్గం వెనుకబాటుకు జానారెడ్డి కారణమని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, నాయకులు అంజయ్య, జవ్వాజి వెంకటేశ్వర్లు, తిరుమల్, నాసర్‌రెడ్డి, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీ, రమేష్, రవి, పెద్దిరాజు, హరికృష్ణ, మరియమ్మ పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

మాడుగులపల్లి : రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని మిర్యాలగూడ శాసన సభ్యుడు నల్లమోతు భాస్కర్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో శనివారం ఆగా మహబూబ్ అలీ ఫంక్షన్ హాల్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 13గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పైసా సాయం చేయకున్నా.. అభివృద్ధిలో రాజీలేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రధాని మోదీ సమైక్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్సేనని, ప్రతిపక్షాలను ఏకం చేసి కేంద్రంపై పోరాటం చేసే సత్తా సీఎం కేసీఆర్‌కు మాత్రమే ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు సాధ్యమన్నారు. సాగు, తాగునీరు, విద్యుత్, ఉపాధి రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఇసుకబావిగూడెం, బొమ్మకల్లు, కల్వెలపాలెం, ఆగామోత్కూర్‌కు చెందిన పలు పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రామలుగౌడ్, ఎంపీపీ సలహాదారు పోకల రాజు, సర్పంచ్‌లు నిమ్మల గోవిందమ్మ, వాంకుడోతు సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, కళింగరెడ్డి పాల్గొన్నారు.



మాడుగులపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

విద్యతోనే సమాజంలో గౌరవం

● సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : విద్య ద్వారనే సమాజంలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నోముల భగత్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తేవాలని కోరారు. ప్రణాళికాబద్ధంగా చదివితేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవసలహాదారు వెంపటి శంకరయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పోషం శ్రీనివాస్ గౌడ్, సురభి రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు బందిలి సైదులు, రావిల్ల చెన్నయ్య, ఆర్‌సీఓ షకిన, ప్రిన్స్‌పాల్ సంధ్య, తామసమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

హాలియా మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో టీయూఎఫ్‌డీసీ నిధులు రూ.75లక్షల వ్యయంతో డైవర్షన్ కెనాల్ నుంచి వైకుంఠధామం వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. హాలియా మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. అనంతరం పట్టణంలోని 4వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం పలు వీధులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు గౌనీ సుధారాణిరాజా రమేష్ యాదవ్, అన్నెపాక శ్రీను, నల్లబోతు వెంకటయ్య, కమిషనర్ కందిమళ్ళ వీరారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురభి రాంబాబు, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, కాంట్రాక్టర్ రిక్కల సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



హాలియాలోని 6వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



చెత్త సేకరణ ఆటోలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం దేవరకొండ మున్సిపాలిటీ సంబంధించి నూతనంగా కొనుగోలు చేసిన చెత్త సేకరణ ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీ తీర్చిదిద్దేందుకు పార్టీలకతీతంగా సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆయా వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు హన్మంతు వెంకటేష్‌గౌడ్, వీరమోని అంజిగౌడ్, పొన్నెబోయిన భూదేవిసైదులు, రయిస్, జయప్రకాష్, తస్కిన్ సుల్తానా, శ్రీవాణిప్రదీప్, నేతాళ్ల భాగ్యలక్ష్మీ, జినుకల లింగయ్య, ఇలియాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మెలోకి..

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె చేయడానికి పీఆర్‌సీ జేఏసీ ఆలోచన చేస్తుందని విద్యుత్ పీఆర్‌సీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, సోమచారి, ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. 24 సంఘాలతో శుక్రవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద చేపట్టిన ధర్నాకు భారీగా తరలివచ్చిన ఉద్యోగులను చూసిన ప్రభుత్వం కమిటీ ద్వారా తమ సమస్యలు పరిష్కరించవడానికి కృషి చేస్తామని చెప్పారని సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ తమ పోరాటం ఆగదన్నారు. వేతన సవరణ చేపట్టాలని, ఆర్టిజన్‌లందరికీ కన్వర్షన్, చేసే పని విద్యార్హతలు బట్టి వేతనం చెల్లించాలని కోరారు. వివిధ శాఖల్లో చేస్తున్న ఆరువేల మంది ఉద్యోగులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌సీ జేఏసీ నాయకులు వేణుగోపాల్, రవీఅందర్‌రెడ్డి, కిషన్‌లాల్, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఇబ్రహీం, నాగమణి, అశోక్, ఇమ్రాన్, సైదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఆర్‌సీ జేఏసీ నాయకులు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మిర్యాలగూడ టౌన్ : చిరుధాన్యాల పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సుభద్ర అన్నారు. శనివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని శ్రీ సత్యసాయి మందిరం ఆవరణలో మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వివిధ సెక్టర్ల నుంచి తయారు చేసిన చిరు ధాన్యాల పౌష్టికాహార వంటకాలను పరిశీలించారు. అదే విధంగా రక్తహీనతలో భాగంగా ఐసీడీఎస్, అంగన్‌వాడీ సిబ్బందికి సంబంధించిన రక్త నమునాలను వైద్యులు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు షీటీం ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో షీటీం సభ్యులు రమణారెడ్డి, మారయ్యలు మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ రేఖ మమత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మిర్యాలగూడ డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా రవి, ప్రకాశ్‌నగర్ డాక్టర్ లక్ష్మిప్రసన్న, షీటీం ఎఎస్ఐ మారయ్య, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, డీపీఏ సైదమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, పద్మ, జ్యోతి, రాధిక, నజీమా, లీలా, సుశీల, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణిలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

మాడుగులపల్లి : చిన్నారులు దృఢంగా ఎదిగేందుకు పౌష్టికాహారం ఇవ్వాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీత్యాతండా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యతపై ఆమె అవగాహన కల్పించారు. అనంతరం బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, అంగన్‌వాడీ టీచర్లు గీత, సరిత, సూర్యకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని బుడ్డోనితండా చింతకుంట్ల, కొండమల్లేపల్లి నాల్గో అంగన్‌వాడీ కేంద్రంలో, గుమ్మడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పోషణ పక్షంలో భాగంగా శనివారం చిరుధాన్యాలపై కిశోర పిల్లలకు చాలా అవసరమని, గర్భిణులకు, బాలింతలకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం శోభారాణి, సునిత, అంగన్‌వాడీ టీచర్ సుజాత, భారతమ్మ, జ్యోతి, గుమ్మడవెల్లి పీఏస్ హెచ్ఎం సీహెచ్.సంజీవకుమార్, అంగన్‌వాడి టీచర్లు అరుంధతి, సుమతి పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : రక్త పరీక్షలు చేయించుకుంటున్న పీడీ సుభద్ర

హాలియా : ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పట్టణంలోని 8వ వార్డు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, సూపర్‌వైజర్ రమాదేవి అంగన్‌వాడీ టీచర్స్ సుజాత, కవిత, పద్మమ్మ, హానిమి, మంజుల, ఏఎన్ఎం, ఆశ నాగేంద్ర, విజయ, మోతీలాల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రక్తహీనతపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఈ కార్యక్రమంలో స్థానికులు, గర్భిణీ, బాలింతలు, కిశోరాబాలికలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రాజెక్టు అధికారి సరళ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత, పద్మ, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

గుర్రంపోడు : గ్రూప్ రాజకీయాలకు బదులు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, ఎమ్మెల్సీ కోటిరెడ్డిపై తమకు ఎంతో గౌరవం ఉందని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సాయంత్రం గుర్రంపోడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పార్టీ బాధ్యలకు, ఎంపీపీగా తనకు ఎలాంటి సమాచారం లేకుండా ఆయన సొంత గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సరికాదన్నారు. సమావేశంలో చెన్నారెడ్డి, చంద్రశేఖర్‌రావు, వైస్ ఎంపీపీ రామేశ్వరీ ధనుంజయ పాల్గొన్నారు.

మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు

కొండమల్లేపల్లి : మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ తెలిపారు. శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని పలు మిల్లులను తనిఖీ చేసి మాట్లాడారు. లెవీని త్వరగా పూర్తి చేయాలని మిల్లర్లకు సూచించారు. ఆయా మిల్లుల సామర్థ్యంపై నవేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు రాజ్యాంగ విరుద్ధం

మిర్యాలగూడ : ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేయడం రాజ్యాంగ విరుద్ధమని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఆరిఫ్ అన్నారు. శనివారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ.సలీం, టీపీసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌పాషా, మాజీ ఎంపీటీసీ తలకొప్పుల సైదులు, ఓబీసీ నాయకులు రవి, అజయ్, వెంకన్న, గౌస్, నవీన్ పాల్గొన్నారు.

నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం

దేవరకొండ : కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని ఖండిస్తూ శనివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జర్పుల లక్ష్మీ,నియోకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమేర్, ఎంపీటీసీ కొర్ర గౌతమి, రమేష్, సుజిత్, వెంకటేశ్వర్లు, పాండునాయక్, సేవ, హరి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడాన్ని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఖండించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్‌లు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ జగన్ నాయక్, బక్కులు, మోత్యనాయక్, ఎండీ ఖదీర్, కిషన్, రమేశ్, వెంకట్‌రెడ్డి, కార్తీక్, పాల్గొన్నారు.



మిర్యాలగూడ : ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

దళిత యువకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

హాలియా : దళిత యువకులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి పిలుపునిచ్చారు. దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం అనుముల మండలంలోని రామడుగులో నిర్వహించిన దళిత చైతన్య గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు లింగాల ప్రభాకర్, నాయకులు పృథ్వీ, కొండల్, రవి, రాంబాబు, కళ్యాణ్, శ్రీధర్, శివ, శ్రీరామ్, శివ, ఆడేపు చంటి, కొండల్, చరణ్, నరసింహ పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానంలో వివక్ష

కొండమల్లేపల్లి : మండలంలోని చింతకుంట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పంది రుద్రమ్మ గ్రామపంచాయతీ అవార్డుల ప్రదానం విషయమై తన అసహనాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఆమె మాట్లాడారు. దళిత సర్పంచ్ అనే ఉద్దేశంతోనే ఎంపీడీఓ ఉప సర్పంచ్‌కు అవార్డును ఇచ్చారని ఆరోపించారు. కోల్‌ముంతలపహాడ్ సర్పంచ్ లేకపోవడంతో గ్రామ కార్యదర్శికి అవార్డు ఇచ్చారని, కాని తమ విషయంలో గ్రామ కార్యదర్శి ఇవ్వకుండా ఉప సర్పంచ్‌కు ఇవ్వడంతో కావాలనే అవమానించారని ఆరోపించారు. ఆమె వెంట పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, సర్పంచులు గడ్డం శ్రీరాములు, రమావత్ రవినాయక్, ఇస్లావత్ రాకేశ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు. ఈ విషయమై కొండమల్లేపల్లి ఎంపీడీఓ బాలరాజురెడ్డిని వివరణ కోరగా అవార్డుల సమయంలో సర్పంచ్ అందుబాటులో లేరని ఇదే సమయంలో ఉప సర్పంచ్ వచ్చి సర్పంచ్ లేదని నాకు అవార్డు ఇవ్వమని కోరగా ఇచ్చామని, ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

దేవరకొండ : దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వారు వినతిపత్రం ర్కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ నర్సింహ, వైస్ ఎంపీపీ సుభాష్‌గౌడ్, గులాం జాఫర్, రాజారావు, వీరారెడ్డి, విజయ్‌కుమార్, మో హన్‌రెడ్డి, జానారెడ్డి, వెంకటేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయి చెల్లించని దుకాణాలు సీజ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో మొండి బకాయిలు ఉన్న దుకాణ యాజమానులకు ముందుగా రెడ్ నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో శనివారం మున్సిపల్‌కమిషనర్ రవీందర్ సాగర్ ఆదేశాల మేరకు ఆర్ఓ కళ్యాణి ఆధ్వర్యంలో ఆర్ఐ రాకేశ్‌తో కలిసి మున్సిపల్ సిబ్బంది తొమ్మిది షాపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కమిషనర్ ఆదేశాల మేరకు ముందస్తుగా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయినా వారిలో ఎలాంటి స్పందన రాకపోవడంతో సాగర్ రోడ్డులోని రైతు బజారు వద్ద గల టీఎస్‌జీఓస్ అసోసియేషన్ భవనానికి చెందిన నాలుగు షాపులు, ఇస్లాంపురలోని ఎక్బాల్ బేగంకు సంబంధించిన ఐదు షాపులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు అవకాశం ఉన్నందున పాత బకాయిదారులు త్వరతిగతిన పన్నులు చెల్లించాలన్నారు. పన్నులు చెల్లించకుంటే ఆస్తులను జప్తు చేయనున్నట్లు తెలిపారు. వారి వెంట బిల్ కలెక్టర్లు ఖలీల్, పుష్పలత, రమేష్, యాదగిరి, ఎల్లయ్య, బిక్షం, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సైదులు తదితరులున్నారు.



షాపులను సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

గొర్రెలు అపహరణ

వేములపల్లి : గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెలను అపహరించారు. ఈ ఘటన మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన పోలెబోయిన వెంకన్న శుక్రవారం గొర్రెలను మేతకు తీసుకువెళ్లి సాయంత్రం తోలుకొచ్చి ఇంటి సమీపంలోని దొడ్డిలో తోలాడు. అర్ధరాత్రి గొర్రెల దొడ్డి వద్దకు వెళ్లి చూడగా గేటు తీసి ఉండి గొర్రెలు బయటకు తిరుగుతున్నాయి. గొర్రెలను లెక్కించగా 15 గొర్రెలు కనిపించలేదు. . దీంతో శనివారం ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

అడవిదేవులపల్లి : ఒక మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై శనివారం అడవిదేవులపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామానికి చెందిన మహిళ దివ్యాంగుడైన తన అన్న రమావత్ నాగునాయక్‌తో కలిసి కిరాణం, బెల్ట్ షాపును నడిపిస్తుంది. చందంపేట మండలం ఉస్మాన్‌కుంటకు చెందిన పానుగోతు వాల్య అనే వ్యక్తి మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామ శివారులో గల ఇందిరానగర్‌లో ఫంక్షన్‌కు స్నేహితులతో కలిసి హాజరయ్యాడు. ఈ క్రమంలో షాపు వద్దకు వచ్చి ఆ మహిళను మద్యం సీసా ఇవ్వాలని కోరగా మద్యం సీసా ధర విషయంలో సహనం కోల్పోయిన వాల్య ఆమె దుర్భాశలాడుతూ చేయి చేసుకునే ప్రయత్నం చేశాడు. వెంటనే అక్కడున్న స్థానికులు రాగ వాల్య తన ద్విచక్ర వాహనంపై పరారు అయ్యేందుకు ప్రయత్నించగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈమేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆగ్రో డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మిర్యాలగూడ : ఆగ్రో డీలర్ల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక వెంకటరమణ ఏజెన్సీలో పట్టణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగ్రో డీలర్లు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ముక్కా రామ్మూర్తి, సంఘం అధ్యక్షుడు తెడ్ల జవహర్‌బాబు, శ్రీనివాస్, అల్లంపల్లి శ్రీనివాస్, గంగవరపు హరిబాబు, అశోక్‌రెడ్డి, వాసు, ఏచూరి శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, బ్రహ్మానందం, ఆర్.రమేష్, నరసింహారావు, రాములు, సీహెచ్.శ్రీను, బసవయ్య, సాగర్, సైదారావు, పవన్ పాల్గొన్నారు.



రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

మిర్యాలగూడ : మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో పట్టణంలోని మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, యుబీఏసెల్ ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎండీ మహమ్మద్‌అలీ మాట్లాడుతూ విద్యార్థులు దోమల నివారణ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షహలాబుతుల్, ప్రిన్సిపాల్ డాక్టర్ నేతల హరిబాబు, వాణి, రమేష్, పూజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



తిరుమలగిరి : విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని శిల్గాపురం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒక్కరోజు జిల్లా, మండల స్థాయి అధికారులుగా, రాజకీయ నాయకులుగా వేషధారణ చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టెబోయిన సైదయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆకవరపు శివప్రసాద్, ఎరనాగుల సైదులు, విద్యాకమిటీ చైర్మన్ లలిత, గ్రామస్తులు బాబురావు నాయక్, ముత్తయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.